## SECTION – A

## SOCIAL AND CULTURAL HISTORY OF ANDHRA PRADESH

1. Ayyana Mahadevi built the Jain temple 'Nedumba Vasati' near Vijayawada. She was the queen of
   (1) Gunaga Vijayaditya
   (2) Jatachodabheema
   (3) Kubja Vishnuvardhana
   (4) Jayasimha Vallabha

   విజయవాడలో 'నెడుంబ వసతి' అనే జైన ఆలయాన్ని అయ్యన మహాదేవి నిర్మించింది. ఆమె ఎవరి పట్టమహిషి ?
   (1) గుణగ విజయాదిత్యుడు
   (2) జటాచోడభీముడు
   (3) కుబ్జ విష్ణువర్ధనుడు
   (4) జయసింహ వల్లభుడు

2. Which of the following books was ***not*** written by Srinatha ?
   (1) Haravilasam
   (2) Madanavilasabanam
   (3) Sivarathri Mahatmyam
   (4) Palnati Veera Charithra

   ఈ క్రింద రచనలలో శ్రీనాథునిచే **రచింపబడనిది** ఏది ?
   (1) హరవిలాసం
   (2) మదనవిలాసబాణం
   (3) శివరాత్రి మహాత్మ్యం
   (4) పల్నాటి వీర చరిత్ర

3. The inscriptions of early Satavahana kings were found in
   (1) Maharashtra (2) Andhra (3) Karnataka (4) Telangana

   ప్రారంభ శాతవాహన రాజుల శాసనాలు కనుగొనబడ్డ ప్రాంతం ?
   (1) మహారాష్ట్ర (2) ఆంధ్ర (3) కర్ణాటక (4) తెలంగాణ

4. Arrange the following Reddi rulers chronologically :
   A. Kumaragiri Reddi
   B. Anavema Reddi
   C. Anavota Reddi
   D. Pedakomati Vema Reddi

   **Codes :**
   (1) D, C, B, A (2) A, B, C, D (3) B, C, D, A (4) C, B, A, D

   క్రింద ఇచ్చిన రెడ్డి రాజులను కాలక్రమానుసారంగా అమర్చండి.
   A. కుమారగిరి రెడ్డి
   B. అనవేమా రెడ్డి
   C. అనవోత రెడ్డి
   D. పెదకోమటి వేమా రెడ్డి

   **కోడ్‌లు :**
   (1) D, C, B, A (2) A, B, C, D (3) B, C, D, A (4) C, B, A, D

5. The first Telugu to English dictionary was composed by
   (1) C.P. Brown (2) Sir Thomas Munro (3) C.P. Wilson (4) Lord Wellesly

   మొదటి తెలుగు నుండి ఆంగ్ల నిఘంటువు కూర్పును ఎవరు చేశారు ?
   (1) సి.పి. బ్రౌన్ (2) సర్ థామస్ మన్రో (3) సి.పి. విల్సన్ (4) లార్డ్ వెల్లస్లీ

6. Who was the author of "Veera Telangana Anubhavalu Gnapakalu" ?
   (1) Mallu Swarajyam
   (2) Bhimi Reddy
   (3) Ravi Narayana Reddy
   (4) Dharma Bixam

   "వీర తెలంగాణా అనుభవాలు జ్ఞాపకాలు" రచయిత ఎవరు ?
   (1) మల్లు స్వరాజ్యం
   (2) భీమి రెడ్డి
   (3) రావి నారాయణ రెడ్డి
   (4) ధర్మ భిక్షం

7. Match List – I with List – II and select the correct answer using the codes given below the lists. (Common codes for English and Telugu Versions)

| List – I (Libraries) | List – II (Established in and at) |
|---|---|
| a. Vignana Chandrika Granthamandali | I. Kovvur, 1916 |
| b. Srikrishnadevaraya Andhra Bhasha Nilayam | II. Hyderabad, 1906 |
| c. Andhra Council of Research | III. Hyderabad, 1901 |
| d. Andhra Saraswati Parishad | IV. Hyderabad, 1922 |

జాబితా – I మరియు జాబితా – II లను జతపరచి క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

| జాబితా – I (గ్రంథాలయాలు) | జాబితా – II (స్థాపన) |
|---|---|
| a. విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి | I. కొవ్వూరు, 1916 |
| b. శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం | II. హైదరాబాద్, 1906 |
| c. ఆంధ్ర కౌన్సిల్ ఆఫ్ రీసర్చ్ | III. హైదరాబాద్, 1901 |
| d. ఆంధ్ర సరస్వతి పరిషత్ | IV. హైదరాబాద్, 1922 |

**Codes/కోడ్‌లు :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | II | III | IV | I |
| (2) | III | IV | II | I |
| (3) | II | III | I | IV |
| (4) | II | I | III | IV |

8. 'Janasraya' is the title of which of the following Vishnukundin rulers ?
   (1) Govindavarma
   (2) Indrabhattarakavarma
   (3) Vikramendravarma
   (4) Madhavavarma

   క్రింద ఇచ్చిన రాజులలో 'జనాశ్రయ' బిరుదు కలిగి ఉన్న విష్ణుకుండిన రాజు ఎవరు ?
   (1) గోవిందవర్మ
   (2) ఇంద్రభట్టారకవర్మ
   (3) విక్రమేంద్రవర్మ
   (4) మాధవవర్మ

**9.** Match List – I with List – II and select the correct answer using the codes given below. (Common codes for English and Telugu Versions)

**List – I (Salt Satyagrahis)**
a. Bulusu Sambamurty
b. Dandu Narayana Raju
c. Kasi Viswanadham
d. Pattabhi Sitaramayya

**List – II (Broke Salt Laws at)**
I. Kakinada
II. Mattapalem
III. Vadarevu
IV. Masulipatnam

జాబితా – I మరియు జాబితా – II లను జతపరచడం ద్వారా క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

**జాబితా – I (ఉప్పు సత్యాగ్రహ నాయకులు)**
a. బులుసు సాంబమూర్తి
b. దండు నారాయణ రాజు
c. కాశీ విశ్వనాథం
d. పట్టాభి సీతారామయ్య

**జాబితా – II (ఉప్పు చట్ట ఉల్లంఘన ప్రదేశం)**
I. కాకినాడ
II. మట్టపాలెం
III. వాడరేవు
IV. మచిలీపట్నం

**Codes/కోడ్‌లు :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | I | II | III | IV |
| (2) | II | IV | III | I |
| (3) | III | II | I | IV |
| (4) | II | I | III | IV |

**10.** Sri Krishna Devaraya erected a pillar of victory to commemorate his conquest of coastal Andhra at

(1) Udayagiri (2) Potnuru (3) Kondaveedu (4) Nagarjunakonda

శ్రీకృష్ణదేవరాయలు తన తీర ఆంధ్ర విజయాలకు చిహ్నంగా ఎక్కడ విజయస్తంభం ప్రతిష్ఠించాడు ?

(1) ఉదయగిరి (2) పొట్నూరు (3) కొండవీడు (4) నాగార్జునకొండ

**11.** Match List – I with List – II and select the correct answer using the codes given below the lists. (Common codes for English and Telugu Versions)

**List – I (Authors)**
a. Pavuluri Mallana
b. Vinukonda Vallabharaya
c. Aryadeva
d. Dignaga

**List – II (Works)**
I. Kreedabhiramam
II. Ganitasara Sangraham
III. Chittasuddi Prakarana
IV. Pramaana Samucchaya

జాబితా – I మరియు జాబితా – II లను జతపరచడం ద్వారా క్రింది వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

**జాబితా – I (రచయితలు)**
a. పావులూరి మల్లన్న
b. వినుకొండ వల్లభరాయ
c. ఆర్యదేవ
d. దిగ్నాగ

**జాబితా – II (రచనలు)**
I. క్రీడాభిరామం
II. గణితసార సంగ్రహం
III. చిత్తశుద్ధి ప్రకరణ
IV. ప్రమాణ సముచ్చయ

**Codes/కోడ్‌లు :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | I | II | III | IV |
| (2) | II | I | IV | III |
| (3) | II | I | III | IV |
| (4) | III | IV | I | II |

12. Manchikallu and Maidavolu inscriptions belong to

(1) Pallavas
(2) Cholas
(3) Chalukyas
(4) Vijayanagara Dynasty

మంచికల్లు మరియు మైదవోలు శాసనాలు ఎవరికి సంబంధించినవి ?

(1) పల్లవులు
(2) చోళులు
(3) చాళుక్యులు
(4) విజయనగర సామ్రాజ్యం

13. Which of the following statements regarding Library Movement are ***correct*** ?

I. In 1915, the Andhra Desa Library Association started a periodical entitled 'Grandhalaya Sarvasvam' in Telugu.

II. Kasinathuni Nageswara Rao is the founder of "Andhra Patrika" established in 1908.

III. Sri Krishnadevaraya Andhra Bhasha Nilayam was established in Kovvur in 1916.

IV. In 1918, Ayyadevara Kaleswara Rao started 'Boat Library Services' in West Godavari.

(1) I, II, IV only
(2) I, III, IV only
(3) II, III, IV only
(4) All of the above

గ్రంథాలయ ఉద్యమం గురించి క్రింది ప్రకటనలలో **సరైనవి** ఏవి ?

I. 1915 లో, ఆంధ్ర దేశ గ్రంథాలయ అసోసియేషన్ 'గ్రంథాలయ సర్వస్వం' అనే పత్రికను తెలుగులో ప్రారంభించారు.

II. కాశీనాథుని నాగేశ్వరరావు ఆంధ్ర పత్రికను 1908 లో ప్రారంభించారు.

III. శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంను 1916 లో, కొవ్వూరులో స్థాపించారు.

IV. 1918 లో, అయ్యదేవర కాళేశ్వరరావు పశ్చిమ గోదావరిలో 'బోట్ లైబ్రరీ సర్వీస్'లను ప్రారంభించారు.

(1) I, II, IV మాత్రమే
(2) I, III, IV మాత్రమే
(3) II, III, IV మాత్రమే
(4) పైవన్నీ

14. Which one of the following statements is ***incorrect*** with reference to megalithic burials in Andhra ?

(1) Tirupati has the largest anthropomorphic burial site collection
(2) Many numbers of cyst burials were found in Vishakhapatnam District
(3) Sarcophagus burials are more in number in Chittoor and Anantapuramu districts
(4) Krishna and Chittoor districts contained many numbers of dolmen burials

క్రింది వాటిలో ఆంధ్రాలోని రాక్షసి గుళ్ళను గురించి **సరికానిది** ఏది ?

(1) అత్యధిక ఆంథ్రోపొమోర్ఫిక్ శ్మశాన వాటికలు తిరుపతిలో ఉన్నాయి
(2) సిస్ట్ సమాధులు అత్యధికంగా విశాఖపట్నంలో ఉన్నాయి
(3) సార్కొఫేగస్ మట్టి శవ పేటికలు, చిత్తూరు మరియు అనంతపురం జిల్లాలలో ఎక్కువగా ఉన్నాయి
(4) కృష్ణా మరియు చిత్తూరు జిల్లాలలో డోల్మెన్ శవ పేటికలు ఎక్కువగా ఉన్నాయి

15. Identify the ***wrong*** match.

| | (Author) | | (Literary Work) |
|---|---|---|---|
| (1) | Gangadevi | – | Marichi Parinayam |
| (2) | Molla | – | Ramayanam |
| (3) | Tallapaka Timmakka | – | Subhadra Kalyanam |
| (4) | Oduva Tirumalamba | – | Varadambika Parinayam |

తప్పుగా జతపరచిన దానిని గుర్తించుము.

| | (రచయిత్రి) | | (రచన) |
|---|---|---|---|
| (1) | గంగాదేవి | – | మరీచీ పరిణయం |
| (2) | మొల్ల | – | రామాయణం |
| (3) | తాళ్ళపాక తిమ్మక్క | – | సుభద్రా కళ్యాణం |
| (4) | ఒడువ తిరుమలాంబ | – | వరదాంబికా పరిణయం |

16. Justice Party Government helped the formation of which University ?

(1) Telugu University
(2) Andhra University
(3) Sri Venkateswara University
(4) Padmavati Mahila Viswa Vidyalayam

జస్టిస్ పార్టీ ప్రభుత్వం ఏ విశ్వవిద్యాలయ స్థాపనకు సహాయపడింది ?

(1) తెలుగు విశ్వవిద్యాలయం
(2) ఆంధ్ర విశ్వవిద్యాలయం
(3) శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
(4) పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం

17. Which of the following statement(s) is/are ***incorrect*** ?

a. Communist Party leaders worked for the Visalandhra Movement and propagated the concept of Visalandhra even before the formation of Andhra State.

b. Communists became a great force in Telangana politics.

c. Communists opposed the formation of integrated linguistic States.

(1) b and c
(2) a and c
(3) a only
(4) c only

క్రింది ప్రకటనలలో ఏది/ఏవి **తప్పు** ?

a. కమ్యూనిస్టు పార్టీ నాయకులు విశాలాంధ్ర ఉద్యమం కోసం పని చేశారు మరియు విశాలాంధ్ర వాదాన్ని ఆంధ్రరాష్ట్ర అవతరణకు ముందే విస్తరింపజేశారు.

b. తెలంగాణ రాజకీయాలలో కమ్యూనిస్టులు బలమైన పాత్ర పోషించారు.

c. కమ్యూనిస్టులు సమగ్ర భాషా రాష్ట్రాల ఏర్పాటును వ్యతిరేకించారు.

(1) b మరియు c
(2) a మరియు c
(3) a మాత్రమే
(4) c మాత్రమే

**18.** Match List – I with List – II and select the correct answer using the codes given below the lists. (Common codes for English and Telugu Versions)

**List – I (Inscriptions)**
- a. Sanigaram inscription
- b. Anumakonda inscription
- c. Bayyaram inscription
- d. Motupalli inscription

**List – II (Rulers)**
- I. Mailamba
- II. Ganapatideva
- III. Prolaraja
- IV. Rudradeva

జాబితా – I మరియు జాబితా – II లను జతపరచడం ద్వారా క్రింది వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

**జాబితా – I (శాసనం)**
- a. శనిగారం శాసనం
- b. అనుమకొండ శాసనం
- c. బయ్యారం శాసనం
- d. మోటుపల్లి శాసనం

**జాబితా – II (పాలకులు)**
- I. మైలాంబ
- II. గణపతిదేవ
- III. ప్రోలరాజ
- IV. రుద్రదేవ

**Codes/కోడ్‌లు :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | IV | III | I | II |
| (2) | I | II | III | IV |
| (3) | III | IV | I | II |
| (4) | II | IV | III | I |

**19.** Which was the First Telugu Newspaper ?

(1) Satya Duta (2) Nilagiri (3) Bharathi (4) Krishna Patrika

మొదటి తెలుగు వార్తాపత్రిక పేరు ఏమి ?

(1) సత్య దూత (2) నీలగిరి (3) భారతి (4) కృష్ణా పత్రిక

**20.** Which of the following statements is ***incorrect*** with reference to the Ikshvakus of Vijayapuri ?

(1) Puranas mentioned Ikshvakus as 'Sri Parvathiyas'

(2) In their inscriptions, Ikshvakus of Vijayapuri had described themselves as the descendants of Ikshvakus of Ayodhya

(3) Ikshvakus of Vijayapuri had matrimonial ties with Sakas/Western Satraps of Ujjain

(4) Veerapurushadatta's reign is considered as the golden age of Buddhism in Andhra

విజయపురి ఇక్ష్వాకులను గూర్చి క్రింది ప్రకటనలలో **సరికానిది** ఏది ?

(1) పురాణాలు ఇక్ష్వాకులను 'శ్రీపర్వతీయులు' అని పేర్కొన్నాయి

(2) విజయపురి ఇక్ష్వాకులు వారి శాసనాలలో తాము అయోధ్య ఇక్ష్వాకుల సంతతివారమని చెప్పుకున్నారు

(3) విజయపురి ఇక్ష్వాకులకు ఉజ్జయిని శక/పశ్చిమ సాత్రపా రాజులతో వివాహ సంబంధం ఉంది

(4) వీరపురుషదత్తుని కాలం ఆంధ్ర బౌద్ధమత చరిత్రలో స్వర్ణయుగం

**21.** Where was the French Settlement in Andhra ?

(1) Rajamundry (2) Hamsala Divi (3) Yanam (4) Ongole

ఆంధ్రలో ఫ్రెంచ్ వారి స్థావరం ఎక్కడ ?

(1) రాజమండ్రి (2) హంసల దీవి (3) యానాం (4) ఒంగోల్

22. **Statement (A)** : Moturpha is a salt tax levied by British East India Company.

**Statement (B)** : The revenue collected by the British East India Company from the zamindars is called 'Peshcush'.

(1) Both (A) and (B) are true
(2) Both (A) and (B) are false
(3) (A) is true, but (B) is false
(4) (A) is false, but (B) is true

ప్రకటన **(A)** : బ్రిటిష్ తూర్పు ఇండియా కంపెనీ విధించిన ఉప్పు పన్నును మోతుర్ఫ అంటారు.

ప్రకటన **(B)** : బ్రిటిష్ తూర్పు ఇండియా కంపెనీ జమీందార్ల నుండి వసూలు చేసిన శిస్తును 'పేష్కష్' అంటారు.

(1) (A) మరియు (B) రెండూ నిజం
(2) (A) మరియు (B) రెండూ తప్పు
(3) (A) నిజం, కానీ (B) తప్పు
(4) (A) తప్పు, కానీ (B) నిజం

23. Which of the following Parties wanted Tirupati as the Capital of Andhra in 1953 ?

(1) United Democratic Party
(2) Praja Socialist Party
(3) Krishikar Lok Party
(4) Kisan Mazdoor Party

క్రింది వాటిలో ఏ పార్టీ 1953 లో తిరుపతిని ఆంధ్ర రాజధానిగా చేయమని కోరింది ?

(1) యునైటెడ్ డెమొక్రాటిక్ పార్టీ
(2) ప్రజా సోషలిస్ట్ పార్టీ
(3) క్రిషికార్ లోక్ పార్టీ
(4) కిసాన్ మజ్దూర్ పార్టీ

24. **Statement (A)** : "Gatha Saptasathi" is a collection of poems which predominantly focused on love and romantic themes.

**Statement (B)** : Gunadya had written Brihatkatha in Sanskrit language.

(1) Both (A) and (B) are true
(2) Both (A) and (B) are false
(3) (A) is true, but (B) is false
(4) (A) is false, but (B) is true

ప్రకటన **(A)** : "గాథా సప్తశతి" అనే కవితా సంకలనం ప్రధానంగా ప్రేమ నేపథ్యానికి సంబంధించినది.

ప్రకటన **(B)** : గుణాఢ్యుడు సంస్కృతంలో బృహత్కథను రచించాడు.

(1) (A) మరియు (B) రెండూ నిజం
(2) (A) మరియు (B) రెండూ తప్పు
(3) (A) నిజం, కానీ (B) తప్పు
(4) (A) తప్పు, కానీ (B) నిజం

25. Who was the Chairman of the Partition Committee constituted by Madras State Government for the formation of separate State ?

(1) T. T. Krishnamachari
(2) Kumaraswamy Raja
(3) Tanguturi Prakasam
(4) Neelam Sanjeeva Reddy

ప్రత్యేక రాష్ట్రం కోసం మద్రాసు ప్రభుత్వం ఏర్పర్చిన విభజన కమిటీ చైర్మన్ ఎవరు ?

(1) టి. టి. కృష్ణమాచారి
(2) కుమారస్వామి రాజా
(3) టంగుటూరి ప్రకాశం
(4) నీలం సంజీవ రెడ్డి

26. In which book was the song 'Desamante Matti Kadoi' written ?

(1) Kanyaka
(2) Manishi
(3) Puttadi Bomma Purnamma
(4) Mutyala Saralu

'దేశమంటే మట్టి కాదోయ్' అనే గేయం ఏ పుస్తకంలో రాయబడ్డది ?

(1) కన్యక
(2) మనిషి
(3) పుత్తడి బొమ్మ పూర్ణమ్మ
(4) ముత్యాల సరాలు

27. Which of the following statement(s) is/are ***incorrect*** ?
   a. Prolaraja bore the title Arikesari.
   b. Nayankara system was introduced by Prataparudra.
   c. Beta II was initiated into Saivism by Rameswara Pandita of Srisailam.
   (1) b and c (2) a and c (3) a only (4) b only

క్రింది ప్రకటనలలో ఏది/ఏవి **సరికానివి** ?
   a. ప్రోలరాజుకు అరికేసరి అను బిరుదు ఉంది.
   b. ప్రతాపరుద్రుడు నాయంకర విధానంను ప్రవేశపెట్టాడు.
   c. శ్రీశైలంకు చెందిన రామేశ్వర పండితుని నుండి రెండో బేతరాజు శైవమత దీక్షను పొందాడు.
   (1) b మరియు c (2) a మరియు c (3) a మాత్రమే (4) b మాత్రమే

28. Match Group – A with Group – B and select the correct answer using the codes given below. (Common codes for English and Telugu Versions)

| Group – A | Group – B |
|---|---|
| a. Jainism | i. Nature Worship |
| b. Buddhism | ii. Ashtanga Margam |
| c. Saivism | iii. Triratna |
| d. Animism | iv. Linga |

గ్రూప్ – A మరియు గ్రూప్ – B లను జతపరచడం ద్వారా క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

| గ్రూప్ – A | గ్రూప్ – B |
|---|---|
| a. జైనిజం | i. ప్రకృతి ఆరాధన |
| b. బుద్ధిజం | ii. అష్టాంగ మార్గం |
| c. శైవిజం | iii. త్రిరత్న |
| d. యానిమిజం | iv. లింగ |

**Codes/కోడ్‌లు :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | i | iii | ii | iv |
| (2) | ii | i | iii | iv |
| (3) | iii | ii | iv | i |
| (4) | iv | ii | i | iii |

29. Which Vishnukundin ruler had transferred the capital from Amarapuri to Denduluru ?
   (1) Vikramendravarma (2) Madhavavarma
   (3) Govindavarma (4) Manchana Bhattaraka

రాజధానిని అమరపురి నుండి దెందులూరుకు మార్చిన విష్ణుకుండిన రాజు ఎవరు ?
   (1) విక్రమేంద్రవర్మ (2) మాధవవర్మ
   (3) గోవిందవర్మ (4) మంచన భట్టారక

30. In which year was the English East India Company established ?

(1) 1600 (2) 1650 (3) 1700 (4) 1750

ఇంగ్లీషు ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రారంభించబడ్డ సంవత్సరం ఏది ?

(1) 1600 (2) 1650 (3) 1700 (4) 1750

31. **Assertion (A)** : Andhra region was not greatly affected by the 1857 revolt as Andhra had no local leaders.

**Reason (R)** : Then reigning Nizam, Nawab Afzal-ud-Dowla adopted pro-British attitude.

(1) Both (A) and (R) are true, and (R) is the correct explanation of (A)

(2) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A)

(3) (A) is true, but (R) is false

(4) (A) is false, but (R) is true

**ధ్రువీకరణ (A)** : ఆంధ్ర ప్రాంతంలో స్థానిక నాయకులు లేనందువల్ల 1857 తిరుగుబాటు ఆంధ్ర ప్రాంతంలో ఎక్కువ ప్రభావం చూపలేదు.

**కారణం (R)** : అప్పటి నిజాం నవాబ్ అఫ్జల్ ఉద్దౌలా బ్రిటీషు వారికి అనుకూల వైఖరి అవలంబించాడు.

(1) (A) మరియు (R) రెండూ నిజం, మరియు (R), (A) ను వివరిస్తుంది

(2) (A) మరియు (R) రెండూ నిజం, కానీ (R), (A) ను వివరించదు

(3) (A) నిజం, కానీ (R) తప్పు

(4) (A) తప్పు, కానీ (R) నిజం

32. **Assertion (A)** : Trade with Rome flourished in the post-Satavahana era.

**Reason (R)** : No ruler had issued coins with ship motif after Satavahanas.

(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

(2) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A)

(3) (A) is true, but (R) is false

(4) (A) is false, but (R) is true

**ధ్రువీకరణ (A)** : శాతవాహనానంతర యుగంలో రోమ్‌తో వాణిజ్యం వర్ధిల్లింది.

**కారణం (R)** : శాతవాహనుల తర్వాత ఏ రాజు కూడా నౌకాముద్రగల నాణేలు ముద్రించలేదు.

(1) (A) మరియు (R) రెండూ నిజం, మరియు (R), (A) ను వివరిస్తుంది

(2) (A) మరియు (R) రెండూ నిజం, కానీ (R), (A) ను వివరించదు

(3) (A) నిజం, కానీ (R) తప్పు

(4) (A) తప్పు, కానీ (R) నిజం

**33.** Match Group – A with Group – B and select the correct answer using the codes given below. (Common codes for English and Telugu Versions)

| Group – A | Group – B |
|---|---|
| a. Duggirala Gopala Krishnaiah | i. Pedanandipadu agitation |
| b. Parvataneni Veeraiah Choudary | ii. Najeevitha Katha |
| c. Ayyadevara Kaleswar Rao | iii. Rama Dandu |
| d. Tripuraneni Ramaswamy Choudary | iv. Kavi Raju |

గ్రూప్ – A మరియు గ్రూప్ – B లను జతపరచడం ద్వారా క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

| గ్రూప్ – A | గ్రూప్ – B |
|---|---|
| a. దుగ్గిరాల గోపాల క్రిష్ణయ్య | i. పెదనందిపాడు ఆందోళన (అజిటేషన్) |
| b. పర్వతనేని వీరయ్య చౌదరి | ii. నా జీవిత కథ |
| c. అయ్యదేవర కాళేశ్వర రావు | iii. రామ దండు |
| d. త్రిపురనేని రామస్వామి చౌదరి | iv. కవి రాజు |

**Codes/కోడ్‌లు :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | iv | ii | i | iii |
| (2) | iii | i | ii | iv |
| (3) | i | ii | iii | iv |
| (4) | ii | iii | i | iv |

**34.** Which of the following statements regarding Kakatiyas are ***correct*** ?

I. Early Kakatiya monarchs had constructed Jain temples.

II. The influence of Chalukya temple architecture could be seen in Kakatiya temples.

III. Thousand pillared temple was built in 'Trikuta style', having three shrines, each dedicated to Rudreshwara, Vasudeva and Suryadeva.

(1) I and II only
(2) I and III only
(3) II and III only
(4) I, II, III

కాకతీయులను గూర్చి క్రింది ప్రకటనలలో **సరైనవి** ఏవి ?

I. తొలి కాకతీయ చక్రవర్తులు జైన ఆలయాలను నిర్మించారు.

II. కాకతీయ ఆలయాలలో చాళుక్య ఆలయ నిర్మాణ ప్రభావం కనిపిస్తుంది.

III. వేయి స్తంభాల గుడిని రుద్రేశ్వర, వాసుదేవ, సూర్యదేవులకు ఉద్దేశించిన త్రికూటాలయ శైలిలో నిర్మించారు.

(1) I మరియు II మాత్రమే
(2) I మరియు III మాత్రమే
(3) II మరియు III మాత్రమే
(4) I, II, III

**35.** Where did the English establish their first factory in Coastal Andhra ?

(1) Kakinada (2) Machilipatnam (3) Visakapatnam (4) Bhimunipatnam

ఆంగ్లేయుల మొదటి కర్మాగారం కోస్తాంధ్రలో ఎక్కడ స్థాపించారు ?

(1) కాకినాడ (2) మచిలీపట్నం (3) విశాఖపట్నం (4) భీముని పట్నం

**36.** Arrange the following ex-Chief Ministers of Andhra Pradesh chronologically and choose the correct answer :

A. Tanguturi Anjaiah
B. Damodaram Sanjivaiah
C. P. V. Narasimha Rao
D. Kasu Brahmananda Reddy

(1) A, D, C, B (2) B, D, C, A (3) A, B, C, D (4) D, C, B, A

క్రింది ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రులను కాలక్రమానుసారంగా అమర్చి, క్రింద ఇచ్చిన సమాధానాలలో సరైన దానిని గుర్తించండి :

A. టంగుటూరి అంజయ్య
B. దామోదరం సంజీవయ్య
C. పి.వి. నరసింహారావు
D. కాసు బ్రహ్మానంద రెడ్డి

(1) A, D, C, B (2) B, D, C, A (3) A, B, C, D (4) D, C, B, A

**37.** Which of the following statements is/are ***incorrect*** ?

a. Billa Surgam Palaeolithic cave site is located in Anantapuramu district.
b. Belum caves located in Nandyal district is the second longest cave in India.
c. Cave sites of Kurnool and Muchatla Chintamani Gavi in A.P. are the only places in India where tools made of animal bones were found in upper palaeolithic context.

(1) a and b (2) b and c (3) a only (4) c only

క్రింది ప్రకటనలలో ఏది/ఏవి **తప్పు** ?

a. పాత రాతియుగపు భిల్లసుర్గం గుహలు అనంతపురము జిల్లాలో ఉన్నాయి.
b. నంద్యాల జిల్లాలో ఉన్న బేలూం గుహలు భారతదేశంలో రెండో అతి పొడవైన గుహలు.
c. జంతువుల ఎముకలతో చేసిన ఎగువ ప్రాచీన శిలాయుగం నాటి పనిముట్లు భారతదేశం అంతటిలో కర్నూలు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు మరియు ముచ్చట్ల చింతామణిగవి గుహలలో మాత్రమే లభించాయి.

(1) a మరియు b (2) b మరియు c (3) a మాత్రమే (4) c మాత్రమే

**38.** Who was the first Telugu writer to win Jnanapith Award for the work titled "Ramayana Kalpavriksham" ?

(1) C. Narayana Reddy
(2) Muppala Ranganayakamma
(3) Vishwanatha Satyanarayana
(4) Rayaprolu Subbarao

"రామాయణ కల్పవృక్షం" అనే రచనకు తెలుగులో జ్ఞానపీఠ అవార్డును పొందిన మొట్టమొదటి తెలుగు రచయిత ఎవరు ?

(1) సి. నారాయణ రెడ్డి
(2) ముప్పాల రంగనాయకమ్మ
(3) విశ్వనాథ సత్యనారాయణ
(4) రాయప్రోలు సుబ్బారావు

**39.** Which of the following statements is ***incorrect*** ?

(1) Kandukuri Veeresalingam is known as the father of renaissance movement in Andhra
(2) "The Crescent" is an English weekly founded by Mutnuri Krishna Rao
(3) Andhra Patrika is the first Telugu political newsweekly
(4) Krishna Patrika was started in 1902 by Konda Venkatappaya

క్రింది ప్రకటనలలో **సరికానిది** ఏది ?

(1) కందుకూరి వీరేశలింగంను 'ఆంధ్రలో పునర్వికాస ఉద్యమ పిత' గా కీర్తించారు
(2) "ది క్రెసెంట్" అనే ఆంగ్ల వారపత్రికను ముట్నూరు కృష్ణారావు స్థాపించారు
(3) ఆంధ్ర పత్రిక తెలుగులోని మొదటి రాజకీయ వారపత్రిక
(4) కృష్ణా పత్రికను 1902 లో కొండా వెంకటప్పయ్య ప్రారంభించారు

40. Arrange the following events chronologically :
A. Implementation of Ryotwari settlement in Madras.
B. Acquisition of Guntur by East India Company.
C. Battle of Padmanabham.
D. Abolition of Zamindari settlement in Andhra.
**Codes** :
(1) A, B, C, D (2) B, C, A, D (3) C, B, D, A (4) D, C, A, B

క్రింది సంఘటనలను కాలక్రమానుసారంగా అమర్చండి :
A. మద్రాసులో రైతువారీ విధానం అమలు.
B. ఈస్ట్ ఇండియా కంపెనీ గుంటూరు ఆక్రమణ.
C. పద్మనాభం యుద్ధం.
D. ఆంధ్రలో జమీందారీ విధానం రద్దు.
కోడ్‌లు :
(1) A, B, C, D (2) B, C, A, D (3) C, B, D, A (4) D, C, A, B

41. **Assertion (A) :** Manumasiddhi II was reinstated on the throne by Ganapatideva.
**Reason (R) :** The power of Nellore Chodas was at its zenith during the reign of Manumasiddhi II.
(1) Both (A) and (R) are true, and (R) is the correct explanation of (A)
(2) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A)
(3) (A) is true, but (R) is false
(4) (A) is false, but (R) is true

**ధ్రువీకరణ (A)** : గణపతిదేవుడు రెండో మనుమసిద్ధికి రాజ్యాన్ని పునరుద్ధరించాడు.
**కారణం (R)** : రెండో మనుమసిద్ధి కాలంలో నెల్లూరు చోడుల అధికారం ఉచ్ఛస్థితికి చేరుకుంది.
(1) (A) మరియు (R) రెండూ నిజం, మరియు (R), (A) ను వివరిస్తుంది
(2) (A) మరియు (R) రెండూ నిజం, కానీ (R), (A) ను వివరించదు
(3) (A) నిజం, కానీ (R) తప్పు
(4) (A) తప్పు, కానీ (R) నిజం

42. Match Group – A with Group – B and select the correct answer using the codes given below. (Common codes for English and Telugu Versions)

| **Group – A (Book)** | **Group – B (Author)** |
|---|---|
| a. Japaneeyamu | i. Gurajada Appa Rao |
| b. Mahaprasthanam | ii. Sri Sri |
| c. Kanyasulkam | iii. Puchalapalli Sundarayya |
| d. Veyipadagalu | iv. Viswanadha Satyanarayana |
| | v. Sriram Veerabrahmam |

గ్రూప్ – A మరియు గ్రూప్ – B లను జతపరచడం ద్వారా క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

| **గ్రూప్ – A (గ్రంథం)** | **గ్రూప్ – B (రచయిత)** |
|---|---|
| a. జపనీయము | i. గురజాడ అప్పారావు |
| b. మహాప్రస్థానం | ii. శ్రీ శ్రీ |
| c. కన్యాశుల్కం | iii. పుచ్చలపల్లి సుందరయ్య |
| d. వేయిపడగలు | iv. విశ్వనాథ సత్యనారాయణ |
| | v. శ్రీరాం వీరబ్రహ్మం |

**Codes/కోడ్‌లు :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | v | ii | i | iii |
| (2) | i | iv | iii | v |
| (3) | iv | i | ii | v |
| (4) | v | ii | i | iv |

43. The Padmanabha battle was fought between
(1) English and French
(2) French and Bobbili Rulers
(3) English and Vizianagaram Zamindars
(4) English and Portuguese

పద్మనాభ యుద్ధం ఎవరి మధ్యన జరిగింది ?
(1) ఆంగ్లేయ మరియు ఫ్రెంచ్
(2) ఫ్రెంచ్ మరియు బొబ్బిలి రాజులు
(3) ఆంగ్లేయ మరియు విజయనగర జమీందార్లు
(4) ఆంగ్లేయ మరియు పోర్చుగీసు

44. Match List – I with List – II and select the correct answer using the codes given below the lists. (Common codes for English and Telugu Versions)

| List – I (Andhra Maha Sabha) | List – II (Presided by) |
|---|---|
| a. 1st Session Andhra Maha Sabha | I. Mocharla Ramachandra Rao |
| b. 2nd Session Andhra Maha Sabha | II. Nyapati Subba Rao |
| c. 3rd Session Andhra Maha Sabha | III. Baiya Narasimheswara Sharma |
| d. 4th Session Andhra Maha Sabha | IV. Raja Rama Rayanimgar |

జాబితా – I మరియు జాబితా – II లను జతపరచడం ద్వారా క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

| జాబితా – I (ఆంధ్ర మహాసభ) | జాబితా – II (అధ్యక్షులు) |
|---|---|
| a. ప్రథమ ఆంధ్ర మహాసభ | I. మోచర్ల రామచంద్ర రావు |
| b. ద్వితీయ ఆంధ్ర మహాసభ | II. న్యాపతి సుబ్బారావు |
| c. తృతీయ ఆంధ్ర మహాసభ | III. బయ్యా నరసింహేశ్వర శర్మ |
| d. నాల్గవ ఆంధ్ర మహాసభ | IV. రాజా రామ రాయనింగార్ |

Codes/కోడ్‌లు :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | III | II | IV | I |
| (2) | II | IV | III | I |
| (3) | II | III | I | IV |
| (4) | II | I | III | IV |

45. Which of the following Chalukya-Chola Viceroys had assumed the title Sarvalokasraya, Sri Vishnuvardhana and celebrated his coronation at Jananathapura (Draksharama) ?
(1) Raja Raja Chola Ganga
(2) Vikrama Chola
(3) Mummadi Chola
(4) Parantaka Chola

క్రింది యిచ్చిన ఏ చాళుక్య–చోళ రాజ ప్రతినిధి తన పట్టాభిషేకాన్ని జననాథపురం (ద్రాక్షారామం)లో జరుపుకున్నాడు మరియు సర్వలోకాశ్రయ, శ్రీ విష్ణువర్ధన బిరుదులను పొందాడు ?
(1) రాజ రాజ చోళ గంగ
(2) విక్రమ చోళ
(3) ముమ్మడి చోళ
(4) పరాంతక చోళ

46. Who was the last Asaf Jahi (Nizam) ruler ?
(1) Osman Ali Khan (2) Sikindar Jah (3) Mahaboob Basha (4) Afzal-ud-daula

అసఫ్ జాహి వంశ (నైజాము) చివరి రాజు
(1) ఉస్మాన్ అలి ఖాన్ (2) సికిందర్ జా (3) మహబూబ్ బాషా (4) అఫ్జల్ ఉద్దౌల

47. According to the Gentlemen's Agreement, what was the ratio of Cabinet representation for Andhra and Telangana ?

(1) 50 : 50 (2) 40 : 60 (3) 60 : 40 (4) 70 : 30

పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య కేబినెట్ మంత్రుల నియామకం ఏ నిష్పత్తిలో జరగాలని నిర్ణయించారు ?

(1) 50 : 50 (2) 40 : 60 (3) 60 : 40 (4) 70 : 30

48. Match List – I with List – II and select the correct answer from the codes given below. (Common codes for English and Telugu Versions)

| **List – I (Authors)** | **List – II (Works)** |
|---|---|
| a. Ketana | I. Markandeya Puranam |
| b. Marana | II. Nirvachanottara Ramayanam |
| c. Tikkana | III. Andhra Bhasha Bhushanam |
| d. Manchena | IV. Keyurabahu Charitra |

జాబితా – I మరియు జాబితా – II లను జతపరచి క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

| **జాబితా – I (రచయితలు)** | **జాబితా – II (రచనలు)** |
|---|---|
| a. కేతన | I. మార్కండేయ పురాణం |
| b. మారన | II. నిర్వచనోత్తర రామాయణం |
| c. తిక్కన | III. ఆంధ్ర భాషా భూషణం |
| d. మంచెన | IV. కేయూరబాహు చరిత్ర |

**Codes/కోడ్‌లు :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | I | II | III | IV |
| (2) | III | I | II | IV |
| (3) | II | I | III | IV |
| (4) | II | I | IV | III |

49. Pedaganjam and Chinaganjam were known for their production of

(1) Textiles (2) Indigo (3) Sugar (4) Salt

పెదగంజాం, చినగంజాం ప్రాంతాలు ఏ ఉత్పత్తికి ప్రసిద్ధి పొందాయి ?

(1) వస్త్రాలు (2) నీలిమందు (3) చక్కెర (4) ఉప్పు

50. "No Pullari (Grass) Tax" Movement was led in Palanadu by

(1) K. V. L. Rao
(2) H. M. Reddy
(3) Kanneganti Hanumanthu
(4) Gurajada Appa Rao

"పల్నాడులో పుల్లరి పన్నులు" చెల్లించ వద్దనే ఉద్యమం నడిపిందెవరు ?

(1) కె. వి. ఎల్. రావు
(2) హెచ్. ఎం. రెడ్డి
(3) కన్నెగంటి హనుమంతు
(4) గురజాడ అప్పారావు

**51.** Match List – I with List – II and select the correct answer using the codes given below the lists. (Common codes for English and Telugu Versions)

| List – I | List – II |
|---|---|
| a. Kakinada riots case | I. February, 1909 |
| b. Bipin Chandra Pal's tour in Andhra | II. July, 1907 |
| c. Kotappa Konda riots | III. April, 1907 |
| d. Tenali Bomb case | IV. April, 1909 |

జాబితా – I మరియు జాబితా – II లను జతపరచడం ద్వారా క్రింద ఇచ్చిన వాటిలో సరి అయిన సమాధానాన్ని గుర్తించండి.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| a. కాకినాడ దొమ్మీ కేసు | I. ఫిబ్రవరి, 1909 |
| b. బిపిన్ చంద్రపాల్ ఆంధ్రదేశ పర్యటన | II. జూలై, 1907 |
| c. కోటప్పకొండ దొమ్మీ | III. ఏప్రిల్, 1907 |
| d. తెనాలి బాంబు కేసు | IV. ఏప్రిల్, 1909 |

**Codes/కోడ్‌లు :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | III | II | I | IV |
| (2) | II | IV | III | I |
| (3) | II | III | I | IV |
| (4) | II | I | III | IV |

**52.** Who was the leader of Chirala Perala Movement ?

(1) Duggirala Gopala Krishnaiah
(2) P. V. Choudary
(3) Potti Sreeramulu
(4) Acharya N. G. Ranga

చీరాల పేరాల ఉద్యమ నాయకుడు ఎవరు ?

(1) దుగ్గిరాల గోపాల కృష్ణయ్య
(2) పి. వి. చౌదరి
(3) పొట్టి శ్రీరాములు
(4) ఆచార్య ఎన్. జి. రంగా

**53.** The architectural structure of which of the following temples exemplifies the independent style of the Chalukya-Cholas, incorporating Pallava and early Chalukya influences ?

(1) Brihadeeshwara temple
(2) Draksharama temple
(3) Padmakshi temple
(4) All of the above

క్రింది ఏ ఆలయ నిర్మాణం, పల్లవ మరియు తొలి చాళుక్యుల నిర్మాణ ప్రభావంతో కూడిన స్వతంత్ర చాళుక్య–చోళుల నిర్మాణ శైలిని ఉదహరిస్తుంది ?

(1) బృహదీశ్వర ఆలయం
(2) ద్రాక్షారామ ఆలయం
(3) పద్మాక్షి ఆలయం
(4) పైవన్నీ

**54.** Which of the following statements is ***incorrect*** ?

(1) September 28 marks the birth anniversary of Gurram Jashuva
(2) He was presented the Sahitya Akademi award for his work titled 'Gabbilam' in 1964
(3) He was appointed to the Andhra Pradesh Legislative Council as a member in 1964
(4) He was awarded the Padma Bhushan by the Government of India

క్రింది ప్రకటనలలో **సరికానిది** ఏది ?

(1) సెప్టెంబర్ 28 గుర్రం జాషువా జయంతి
(2) 'గబ్బిలం' అనే రచనకు గాను జాషువాకు 1964 లో సాహిత్య అకాడమీ అవార్డును ప్రదానం చేశారు
(3) జాషువా 1964 లో ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో సభ్యత్వం పొందారు
(4) భారత ప్రభుత్వం జాషువాను పద్మభూషణ్‌తో సత్కరించింది

55. Telugu Ganga Canal Water is supplied to which of the following states ?
(1) Telangana (2) Karnataka (3) Uttar Pradesh (4) Tamil Nadu
తెలుగు గంగ కాలువ ద్వారా నీరు ఏ రాష్ట్రానికి పంపబడుతుంది ?
(1) తెలంగాణా (2) కర్నాటక (3) ఉత్తర ప్రదేశ్ (4) తమిళనాడు

56. Eastern Ghats in Srikakulam are called
(1) Papi Kondalu (2) Palakondalu
(3) Nallamala Kondalu (4) Mahendra Girulu
శ్రీకాకుళంలో తూర్పు కనుమలను ఏ పేరుతో పిలుస్తారు ?
(1) పాపి కొండలు (2) పాల కొండలు
(3) నల్లమల కొండలు (4) మహేంద్ర గిరులు

57. Who was the founder of Vivekavardhini Newspaper ?
(1) K. Venkatarathnam (2) Veeresalingam Panthulu
(3) Venkataraya Sastry (4) D. Rangacharyulu
వివేకవర్ధిని వార్తాపత్రిక స్థాపకులు ఎవరు ?
(1) కె. వెంకటరత్నం (2) వీరేశలింగం పంతులు
(3) వెంకటరాయ శాస్త్రి (4) డి. రంగాచార్యులు

58. Which religion did King Kharavela patronise ?
(1) Jainism (2) Buddhism (3) Shaivism (4) Vaishnavism
ఖారవేల రాజు పోషించిన మతం ఏది ?
(1) జైనం (2) బౌద్ధం (3) శైవం (4) వైష్ణవం

59. Who was the founder of Common Weal and New India newspapers ?
(1) Sarojini Naidu (2) Bal Gangadhar Tilak
(3) Annie Besant (4) Lala Lajapat Rai
కామన్ వీల్ మరియు న్యూ ఇండియా వార్తాపత్రికల స్థాపకులు ఎవరు ?
(1) సరోజినీ నాయుడు (2) బాల గంగాధర్ తిలక్
(3) అని బిసెంట్ (4) లాలా లజపత్ రాయ్

60. Which of the following statement(s) is/are ***incorrect*** ?
a. Vijayaditya II is credited with the construction of 108 temples.
b. Raja Raja Narendra constructed Rajarajeswara temple at Biccavole.
c. Chalukya Bhima constructed Bhimeswara Swamy temple at Draksharama.
(1) a and c (2) b and c (3) b only (4) c only
క్రింది ప్రకటనలలో **సరికానిది(వి)** ఏది/ఏవి ?
a. రెండో విజయాదిత్యుడు 108 ఆలయాలను నిర్మించాడు.
b. రాజ రాజ నరేంద్రుడు బిక్కవోలులో రాజరాజేశ్వర ఆలయాన్ని నిర్మించాడు.
c. చాళుక్య భీముడు ద్రాక్షారామంలో భీమేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాడు.
(1) a మరియు c (2) b మరియు c (3) b మాత్రమే (4) c మాత్రమే

61. Which poet was called the "Poet of the Millennium" ?
(1) Rayaprolu Subba Rao
(2) Sri Sri
(3) Gurram Jashuva
(4) Devulapalli Venkata Krishna Sastri
"మిలీనియం కవి" గా పిలువబడిన కవి ఎవరు ?
(1) రాయప్రోలు సుబ్బారావు
(2) శ్రీశ్రీ
(3) గుర్రం జాషువా
(4) దేవులపల్లి వేంకట కృష్ణ శాస్త్రి

62. Andhra State was formed on
(1) 1st October 1953 (2) 1st November 1953 (3) 1st November 1956 (4) 26th January 1950
ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటైన తేదీ
(1) 1 అక్టోబర్ 1953 (2) 1 నవంబర్ 1953 (3) 1 నవంబర్ 1956 (4) 26 జనవరి 1950

63. Arrange the following in chronological order :
A. Formation of the Visalandra Mahasabha
B. Dhar Commission
C. Swami Sitaram's fast
D. Formation of States Re-organization Commission
**Codes :**
(1) A, B, C, D (2) B, A, C, D (3) C, A, B, D (4) D, C, A, B
క్రింది అంశాలను కాలక్రమానుగుణంగా అమర్చండి :
A. విశాలాంధ్ర మహాసభ ఏర్పాటు
B. ధార్ కమీషన్
C. స్వామి సీతారామ్ నిరాహార దీక్ష
D. రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం ఏర్పాటు
**కోడ్‌లు :**
(1) A, B, C, D (2) B, A, C, D (3) C, A, B, D (4) D, C, A, B

64. Undavally caves are associated with
(1) Vishnukundins (2) Kakatiyas (3) Rashtrakutas (4) Reddi kings
ఉండవల్లి గుహలు ఎవరికి సంబంధించినవి ?
(1) విష్ణుకుండినులు (2) కాకతీయులు (3) రాష్ట్రకూటులు (4) రెడ్డి రాజులు

65. **Assertion (A)** : British ship 'Globe' under the command of Captain Hawkins arrived at Machilipatnam in 1611 A.D.
**Reason (R)** : Quli Qutub Shah permitted the English East India Company to establish a factory at Machilipatnam.
(1) Both (A) and (R) are true, and (R) is the correct explanation of (A)
(2) Both (A) and (R) are true, but (R) is not the correct explanation of (A)
(3) (A) is true, but (R) is false
(4) (A) is false, but (R) is true
**ధ్రువీకరణ (A)** : 1611 A.D. లో కెప్టెన్ హాకిన్స్ దళాధిపత్యంలో గ్లోబ్ అనే ఆంగ్ల నౌక మచిలీపట్నం రేవును చేరుకుంది.
**కారణం (R)** : మచిలీపట్నంలో వర్తక స్థావరాన్ని నెలకొల్పడానికి ఇంగ్లీషు తూర్పు ఇండియా కంపెనీకి కులీ కుతుబ్ షా అనుమతి ఇచ్చాడు.
(1) (A) మరియు (R) రెండూ నిజం, మరియు (R), (A) ను వివరిస్తుంది
(2) (A) మరియు (R) రెండూ నిజం కానీ (R), (A) ను వివరించదు
(3) (A) నిజం, కానీ (R) తప్పు
(4) (A) తప్పు, కానీ (R) నిజం

**66.** Who was known as the first Principal Collector of Rayalaseema ?

(1) Sir Thomas Munro
(2) Sir C.P. Brown
(3) Sir Arthur Cotton
(4) Rev. Noble

రాయలసీమ మొదటి ప్రధాన కలెక్టర్ ఎవరు ?

(1) సర్ థామస్ మన్రో
(2) సర్ సి.పి. బ్రౌన్
(3) సర్ ఆర్థర్ కాటన్
(4) రెవ్. నోబిల్

**67.** Which Fruit was introduced by the Portuguese to the Telugu soil ?

(1) Banana (2) Apple (3) Orange (4) Tomato

పోర్చుగీస్ వారు తెలుగు వారికి పరిచయం చేసిన పండు పేరేమి ?

(1) అరటి (2) ఆపిల్ (3) బత్తాయి (4) టొమాటో

**68.** Which of the following statements is/are ***incorrect*** ?

I. Saktivarma had married Kundavai, the daughter of Raja Raja Chola I.
II. Raja Raja Narendra had married Ammangaidevi, the daughter of Rajendra Chola I.
III. Rajendra Chalukya had married Madurantaki, the daughter of Rajendra Chola II.

(1) Only I
(2) Only II
(3) I and III only
(4) I and II only

క్రింది ప్రకటనలలో **సరికానిది(వి)** ఏది/ఏవి ?

I. శక్తివర్మ మొదటి రాజ రాజ చోళుని కుమార్తె కుందవైని వివాహం చేసుకున్నాడు.
II. రాజరాజ నరేంద్రుడు మొదటి రాజేంద్ర చోళుని కుమార్తె అమ్మంగైదేవిని వివాహం చేసుకున్నాడు.
III. రాజేంద్ర చాళుక్యుడు రెండో రాజేంద్ర చోళుని కుమార్తె మధురాంతకిని వివాహం చేసుకున్నాడు.

(1) I మాత్రమే
(2) II మాత్రమే
(3) I మరియు III మాత్రమే
(4) I మరియు II మాత్రమే

**69.** Which of the following poets is known as "Abhinava Nannaya" ?

(1) Vishwanatha Satyanarayana
(2) Rayaprolu Subbarao
(3) Boyi Bhimanna
(4) Srirangam Srinivasarao

ఈ క్రింది కవులలో ఎవరిని "అభినవ నన్నయ" అంటారు ?

(1) విశ్వనాథ సత్యనారాయణ
(2) రాయప్రోలు సుబ్బారావు
(3) బోయి భీమన్న
(4) శ్రీరంగం శ్రీనివాసరావు

**70.** Who was the founder of Andhra Bank ?

(1) Kakani Venkata Ratnam
(2) Harisarvothama Rao
(3) Kaleshwar Rao
(4) Bhogaraju Pattabhi Sitaramaiah

ఆంధ్రా బ్యాంక్ వ్యవస్థాపకులు ఎవరు ?

(1) కాకాని వెంకట రత్నం
(2) హరిసర్వోత్తమ రావు
(3) కాళేశ్వర రావు
(4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

**71.** Which of the following statements regarding Nannaya Bhattu are ***correct*** ?

I. Nannaya Bhattu was a Telugu poet and the author of 'Andhra Mahabharatam', a Telugu retelling of the Sanskrit-language Mahabharata.

II. He is also credited with writing the Andhra Shabda Chintamani, a Sanskrit treatise on Telugu grammar.

III. Raja Raja Narendra donated Nandampudi Agrahara to Nannaya.

(1) I and II (2) I and III (3) II and III (4) I , II, III

నన్నయ భట్టుని గూర్చి ఈ క్రింది ప్రకటనలలో **సరైనవి** ఏవి ?

I. తెలుగు కవి అయిన నన్నయ భట్టు సంస్కృత కావ్యమైన మహాభారతంను తెలుగులోకి ఆంధ్ర మహాభారతంగా అనువదించారు.

II. తెలుగు వ్యాకరణం గూర్చి నన్నయ సంస్కృతంలో ఆంధ్ర శబ్ద చింతామణిని కూడా రచించారు.

III. రాజ రాజ నరేంద్రుడు నన్నయకు నందంపూడి అగ్రహారాన్ని దానం చేశారు.

(1) I మరియు II (2) I మరియు III (3) II మరియు III (4) I, II, III

**72.** Who was the founder of the first girls schools at Rajahmundry ?

(1) Madapati Hanumantha Rao (2) Gurajada Appa Rao

(3) Prakasam Panthulu (4) Veeresalingam Panthulu

బాలికల కోసం తొలి సారి పాఠశాలలు రాజమండ్రిలో ప్రారంభించిందెవరు ?

(1) మాడపాటి హనుమంత రావు (2) గురజాడ అప్పారావు

(3) ప్రకాశంపంతులు (4) వీరేశలింగం పంతులు

**73.** Blue Water Policy is associated with

(1) Portuguese (2) French (3) Dutch (4) English

నీలి నీటి విధానం ఎవరికి సంబంధించింది ?

(1) పోర్చుగీసు (2) ఫ్రెంచ్ (3) డచ్ (4) ఇంగ్లీష్

**74.** The first novel in Telugu language was

(1) Ekavira (2) Chivaraku Migiledi

(3) Malapalli (4) Rajashekara Charitam

తెలుగు భాషలో మొదటగా వచ్చిన నవల పేరు ఏమి ?

(1) ఏకవీర (2) చివరకు మిగిలేది

(3) మాలపల్లి (4) రాజశేఖర చరితము

**75.** Which of the following statements is ***not*** true about the Satavahanas ?

(1) They were described as Andhra Brithyas in Puranas

(2) They issued bilingual coins in Prakrit and Dravidian Script

(3) They were patrons of Buddhism and Hinduism

(4) They had matrimonial alliance with Kakatiyas

క్రింది ప్రకటనలలో శాతవాహనులను గూర్చి నిజం **కాని** ప్రకటన ఏది ?

(1) పురాణాలలో వారిని ఆంధ్ర భృత్యులని పేర్కొన్నారు

(2) వారు ప్రాకృత మరియు ద్రావిడ లిపిలతో కూడిన ద్విభాషా నాణేలను ముద్రించారు

(3) వారు బౌద్ధం మరియు హిందు మతాలను పోషించారు

(4) వారికి కాకతీయులతో వైవాహిక బంధం ఉంది

## SECTION – B

## INDIAN CONSTITUTION

76. The power to increase the number of judges in the Supreme Court of India is vested in
(1) Law Commission (2) President of India (3) Parliament (4) Collegium

భారత సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం ఎవరికి ఉంది ?
(1) లా కమిషన్ (2) భారత రాష్ట్రపతి (3) పార్లమెంట్ (4) కొలీజియం

77. Which of the following statements is/are ***not*** correct regarding the 73rd Constitutional Amendment Act ?
A. 18 functional items were placed within the purview of Panchayats.
B. The Act does not apply to the States of Nagaland, Meghalaya, Mizoram.
C. The Act bars interference by courts in the electoral matters of Panchayats.
D. Reservation of seats to BCs is a compulsory provision under this Act.
(1) A and D only
(2) A, B and D only
(3) A and B only
(4) A, C and D only

73 వ రాజ్యాంగ సవరణ చట్టానికి సంబంధించి ఏది(వి) సరైనది(వి) **కావు** ?
A. 18 ఫంక్షనల్ అంశాలను పంచాయితీల పరిధిలో ఉంచారు.
B. నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం రాష్ట్రాలకు ఈ చట్టం వర్తించదు.
C. పంచాయితీల ఎన్నికల వ్యవహారాల్లో కోర్టుల జోక్యాన్ని చట్టం నిషేధిస్తుంది.
D. ఈ చట్టం ప్రకారం బీసీలకు సీట్ల రిజర్వేషన్ తప్పనిసరి నిబంధన.
(1) A మరియు D మాత్రమే
(2) A, B మరియు D మాత్రమే
(3) A మరియు B మాత్రమే
(4) A, C మరియు D మాత్రమే

**78.** Match the Constitutions of different countries given in List – A with their Provisions given in List – B which are adopted in Indian Constitution. (Common code for English and Telugu Versions)

| List – A | List – B |
|---|---|
| a. UK Constitution | i. The idea of Residual Powers |
| b. Irish Constitution | ii. The idea of Rule of Law |
| c. United States of America Constitution | iii. Directive Principles of State Policy |
| d. Canadian Constitution | iv. Power of Judicial Review |

జాబితా – A లోని వివిధ దేశాల వారి రాజ్యాంగాలను జాబితా – B లో భారతదేశం స్వీకరించిన రాజ్యాంగ అంశాలతో సరిపోల్చండి.

| జాబితా – A | జాబితా – B |
|---|---|
| a. బ్రిటీష్ రాజ్యాంగం | i. అవశేష అధికారాల ఆలోచన |
| b. ఐరిష్ రాజ్యాంగం | ii. చట్టపాలన యొక్క ఆలోచన |
| c. అమెరికా రాజ్యాంగం | iii. రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు |
| d. కెనడా రాజ్యాంగం | iv. జ్యుడీషియల్ రివ్యూ అధికారం |

**Codes/కోడ్‌లు :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (1) | iii | iv | ii | i |
| (2) | ii | iii | iv | i |
| (3) | iii | i | iv | ii |
| (4) | iv | i | ii | iii |

79. The concept of Judicial Activism was originated and developed in

(1) USA (2) India (3) UK (4) USSR

న్యాయసరమైన క్రియాశీలత (జ్యుడిషియల్ యాక్టివిజం) భావన ఎక్కడ ఉద్భవించింది మరియు అభివృద్ధి చేయబడింది ?

(1) USA (2) భారతదేశం (3) UK (4) USSR

80. **Assertion (A) :** Mandamus normally is not issued to Govt. for making law.

**Reason (R) :** Mandamus cannot lie in absence of policy. Once policy is laid down, terms of policy can be enforced.

(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

(2) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)

(3) (A) is true but (R) is false

(4) Both (A) and (R) are false

ప్రకటన **(A) :** మాండమస్ సాధారణంగా చట్టం చేయడానికి ప్రభుత్వానికి ఇవ్వబడదు.

**కారణం (R) :** విధాన నిర్ణయము లేనిచో మాండమస్ ఉండదు. విధానము నిర్ణయించబడిన తరువాత, విధానములోని అంశాలను అమలు చేయించవచ్చు.

(1) (A) మరియు (R) రెండూ నిజం మరియు (R) అనేది (A) కు సరైన వివరణ

(2) (A) మరియు (R) రెండూ నిజం, కానీ (R) అనేది (A) కు సరైన వివరణ కాదు

(3) (A) నిజం కానీ (R) తప్పు

(4) (A) మరియు (R) రెండూ తప్పు

81. Which of the following is ***not*** a condition for the political party to be recognised as National Party ?

(1) The party wins two percent of seats in the Lok Sabha from at least three different states

(2) The party, at a general election to Lok Sabha or Legislative Assembly, polls six percent of valid votes in any four or more States and in addition it wins four Lok Sabha seats from any State or States

(3) It is recognised as a State party in any four States

(4) None of the above

క్రింది వాటిలో ఏది ఒక రాజకీయ పార్టీ జాతీయ పార్టీగా గుర్తించబడటానికి షరతు **కాదు** ?

(1) ఆ పార్టీ కనీసం మూడు రాష్ట్రాల నుంచి లోక్‌సభలో రెండు శాతం సీట్లను గెలుచుకోవాలి

(2) ఆ పార్టీ లోక్‌సభ లేదా శాసనసభలకు జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఏదైనా నాలుగు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలలో చెల్లుబాటు అయ్యే ఓట్లలో, ఆరు శాతం ఓట్లు పొందాలి మరియు ఏదైనా రాష్ట్రం లేదా రాష్ట్రాల నుండి నాలుగు లోక్‌సభ స్థానాలను గెలుచుకోవాలి

(3) ఏదైనా నాలుగు రాష్ట్రాల్లో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందాలి

(4) పైవేవీ కావు

82. Match List – I with List – II. (Common codes for English and Telugu Versions)

| List – I (Borrowed Feature) | List – II (Source) |
|---|---|
| a. Emergency Provisions | i. United Kingdom |
| b. Suspension of Fundamental Rights during Emergency | ii. Australia |
| c. Concept of Concurrent List | iii. Government of India Act, 1935 |
| d. Single Citizenship | iv. German Constitution |
| | v. USA |

జాబితా – I ని జాబితా – II తో సరిపోల్చండి.

| జాబితా – I (అరువు తీసుకున్న ఫీచర్) | జాబితా – II (మూలం) |
|---|---|
| a. అత్యవసర నిబంధనలు | i. యునైటెడ్ కింగ్‌డమ్ (UK) |
| b. అత్యవసర సమయంలో ప్రాథమిక హక్కుల సస్పెన్షన్ | ii. ఆస్ట్రేలియా |
| c. ఉమ్మడి జాబితా భావన | iii. భారత ప్రభుత్వ చట్టం, 1935 |
| d. ఏక పౌరసత్వం | iv. జర్మనీ రాజ్యాంగం |
| | v. USA |

**Codes/కోడ్‌లు :**

| | | | | |
|---|---|---|---|---|
| (1) | a – iv | b – i | c – v | d – ii |
| (2) | a – v | b – iii | c – ii | d – i |
| (3) | a – iii | b – iv | c – ii | d – i |
| (4) | a – v | b – iii | c – i | d – ii |

83. As per the provisions of Right to Information Act, the State Chief Information Commissioner is appointed by the Governor, on the recommendations of a committee comprising of,

A. Chief Minister of the concerned State
B. Chief Justice of the concerned State High Court
C. Leader of the Opposition in the State Assembly
D. Cabinet Minister nominated by the Chief Minister

(1) A, B, C and D
(2) A, C and D
(3) A, B and C
(4) B, C and D

సమాచార హక్కు చట్టంలోని నిబంధనల ప్రకారం, రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్‌ను క్రింది వారిలో ఎవరితో కూడిన కమిటీ సిఫార్సులపై గవర్నర్ నియమిస్తారు.

A. సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి
B. సంబంధిత రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
C. రాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకుడు
D. ముఖ్యమంత్రి నామినేట్ చేసిన క్యాబినెట్ మంత్రి

(1) A, B, C మరియు D
(2) A, C మరియు D
(3) A, B మరియు C
(4) B, C మరియు D

84. Which of the following statements about the Attorney General of India is/are *correct* ?

i. The President shall appoint a person who is qualified to be appointed a Judge of the Supreme Court to be Attorney General of India.

ii. He shall have right of audience in all courts in the territory of India.

iii. He shall hold office during the pleasure of the Prime Minister.

iv. He shall receive remuneration as the Parliament may determine.

(1) Only i and ii
(2) Only i
(3) Only i and iii
(4) All of the above

భారత అటార్నీ జనరల్ గురించి క్రింది ప్రకటనలలో సరైనది(వి) ఏది/ఏవి ?

i. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించటానికి అర్హత ఉన్న వ్యక్తిని భారత అటర్నీ జనరల్‌గా రాష్ట్రపతి నియమిస్తారు.

ii. భారత భూభాగంలోని అన్ని కోర్టులలో అతనికి వాదన వినిపించే హక్కు ఉంటుంది.

iii. అతను ప్రధానమంత్రికి విశ్వాసమున్నంత వరకు పదవిలో ఉంటాడు.

iv. అతను పార్లమెంటు నిర్ణయించే విధంగా వేతనం పొందవచ్చు.

(1) i మరియు ii మాత్రమే
(2) i మాత్రమే
(3) i మరియు iii మాత్రమే
(4) పైవన్నీ

85. Match List – I with List – II. (Common codes for English and Telugu Versions)

| **List – I (Writ)** | **List – II (Meaning)** |
|---|---|
| a. Quo-Warranto | i. to be certified |
| b. Mandamus | ii. by what Authority |
| c. Habeas Corpus | iii. we command |
| d. Certiorari | iv. to have the body of |

జాబితా – I ని జాబితా – II తో సరిపోల్చి, దిగువ ఇవ్వబడిన కోడ్‌ల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

| **జాబితా – I రిట్ (అధిలేఖ)** | **జాబితా – II (అర్థం)** |
|---|---|
| a. క్వో-వారంటో (అధికారపృచ్ఛ) | i. ధృవీకరించబడాలి |
| b. మాండమస్ (పరమాదేశ) | ii. ఏ అధారిటీ ద్వారా |
| c. హెబియస్ కార్పస్ (బందీ ప్రత్యక్ష) | iii. మేము ఆదేశిస్తాము |
| d. సెర్షియోరరి (ఉత్ప్రేషణ) | iv. దేహాన్ని కలిగి ఉండాలి |

**Codes/కోడ్‌లు :**

| | | | | |
|---|---|---|---|---|
| (1) | a – ii | b – i | c – iv | d – iii |
| (2) | a – ii | b – iii | c – iv | d – i |
| (3) | a – i | b – iii | c – ii | d – iv |
| (4) | a – iv | b – ii | c – iii | d – i |

86. Consider the following statements :
**Assertion (A) :** One of the most controversial Articles in the Constitution is Article 356.
**Reason (R)** : It is imposed when the Government of the State cannot be carried on in accordance with the provisions of the Constitution.
(1) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)
